జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజా జ్యోతి

ప్రతిఅక్షరం - ప్రజల కోసం

ఖమ్మం

బుధవారం 25 డిసెంబర్ 2024




## రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ఉద్దేశం



వివరాలులోపలి పేజీలో

# ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

- ఆర్థిక పరిస్థితి బాగాలేకపోయినప్పటికీ 20 లక్షల ఇళ్లు నిర్మిస్తాం!
- పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి
- ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేలో వేగం పెరిగింది
- 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుంది
- సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటాం
- తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టింది

ఖమ్మం

రాష్ట్ర ఆర్థిక పరిస్థితి సరిగ్గా లేదని, అయినప్పటికీ తాము నాలుగేళ్లలో 20 లక్షల ఇళ్లను నిర్మించి తీరుతామని తెలంగాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. కొత్త ఏడాదిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను ప్రారంభిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల దరఖాస్తుల సర్వేలో వేగం పెరిగిందని, ఇప్పటి - మిగతా3లో



# ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం

రెవెన్యూ లోకి పూర్వ వీఆర్వోలను తీసుకోవడం మా అదృష్టం.

రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు హర్షం.




రెవెన్యూ చరిత్రలో భూ భారతి ఓ మైలురాయిగా కితాబు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల , టీ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , తదితరుల అండతోనే తాము విజయం సాధించామన్న గరికె ఖమ్మంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పై ప్రశంసలు కురిపించిన వీఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు గరికె . గత ప్రభుత్వ పాలనలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో రెండున్నర సంవత్సరాలుగా మానసిక వేదనతో ఆందోళనలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా 5,139 మంది వీఆర్వోల కుటుంబాలకు అండగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విఆర్ఓ లను రెవిన్యూలోకి ఆప్షన్ పద్ధతిలో తీసుకుంటూ నిర్ణయించడం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికి ఉపేంద్ర రావు అన్నారు . మంగళవారం ఖమ్మం లోని టీటీడీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల

వివరాలులోపలి పేజీలో

# 26న భారీ ప్రదర్శన ఆవిర్భావసభ ఏడాది పొడవున సంబురాలు




భారత కమ్యూనిస్టుపార్టీ పండో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఖమ్మంలో పాత కలెక్టరేట్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ఎర్రకవాత్ నిర్వహించనున్నామని భక్తరామదాసు కళాక్షేత్రం ఆవిర్భా సభ నిర్వహిస్తామని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావుతెలిపారు. తొలుత ఇందిరానగర్లో ఏర్పాటు చేసిన పైలాను వద్ద శత సంవత్సర ఉత్సవాలకు చిహ్నంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సి.వి.ఐ సీనియర్ నాయకులు వువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు పశ్యపద్మపాల్గొంటారని ఆయన తెలిపారు. మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ స్వాతంత్రానికి పూర్వమే అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నదని స్వాతంత్ర సంగ్రామంలోను ఆ తరువాత జరిగిన అనేక పోరాటాల్లోను సి.పి.ఐ అత్యంత కీలక భూమిక పోషించిందని హేమంతరావు తెలిపారు.

# ఎలాంటి ప్రలోభాలు లేకుండా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తాం

-మొదటిపేజీ తరువాయి

వరకు 32 లక్షల కుటుంబాల సర్వే పూర్తి చేసి మొబైల్ యాప్‌లో నమోదు చేసినట్లు తెలిపారు. త్వరలో ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన వెబ్ సైట్, టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులోకి తీసుకువస్తామన్నారు. తెలంగాణ వచ్చిన తర్వాత కేసీఆర్ ప్రభుత్వం హౌసింగ్ డిపార్ట్ మెంట్‌ను పూర్తిగా పక్కకు పెట్టిందని రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. తప్పులు దొర్లకుండా నిజమైన ఇందిరమ్మ లబ్ధి దారులను ఎంపిక చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. జిల్లాకో స్పెషల్ ఆఫీసర్‌ను నియమించామని గుర్తుచేశారు. మొదటి విడతలో నాలుగున్నర లక్షల ఇళ్లు ఇస్తామని వివరించారు. ఇవాళ(మంగళవారం) ఇందిరమ్మ ఇండ్ల సర్వేపై మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలంగాణ సచివాలయంలో అధికారులతో కీలక భేటీ అయ్యారు. రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక సర్వేపై అధికారులతో చర్చించి కీలక ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో 33 జిల్లాల నుంచి ప్రాజెక్ట్ డైరెక్టర్లు పాల్గొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 19,000 మంది సిబ్బందితో యాప్ ద్వారా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ చేపట్టినట్లు తెలిపారు. ప్రజా పాలనలో ఇందిరమ్మ ఇండ్ల కోసం 80 లక్షల మంది దరఖాస్తు చేసుకున్నారని గుర్తుచేశారు. దరఖాస్తుల ఆధారంగా ఇంటింటికీ వెళ్లి సర్వే పూర్తి చేసినట్లు



వివరించారు. నిన్నటి వరకు 30 లక్షల పైచిలుకు అప్లికేషన్ల సర్వే పూర్తి అయినట్లు మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు.

ఈసందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... ప్రజాపాలనలో ఇందిరమ్మ ఇళ్ల కోసం వచ్చిన 80 లక్షల దరఖాస్తుల పరిశీలన జనవరి మొదటి వారానికి పూర్తవుతుందన్నారు. లబ్ధిదారుల ఎంపికను పూర్తి చేసి సంక్రాంతి నాటికి ఇళ్ల నిర్మాణాన్ని ప్రారంభించేలా చర్యలు తీసుకుంటామన్నారు.

గత బీఆర్ఎస్ ప్రభుత్వం నిర్వీర్యం చేసిన హౌసింగ్ కార్పొరేషన్‌ను తిరిగి బలోపేతం చేస్తున్నామన్నారు. వివిధ విభాగాల్లో ఉన్న కార్పొరేషన్ ఉద్యోగులను 95 శాతం వెనక్కి తీసుకొచ్చినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం నిరంతర ప్రక్రియ అన్నారు. త్వరలో విధివిధానాలు ప్రకటిస్తామన్నారు. 80 లక్షల మంది ఇందిరమ్మఇళ్ల కోసం దరఖాస్తు పెట్టుకున్నారని చెప్పారు. ఇందిరమ్మ యాప్‌ను ఏర్పాటు చేసి లబ్ధిదారుల వివరాలు సేకరిస్తున్నామని చెప్పారు. కేంద్ర ప్రభుత్వ నిధులను కూడా వినియోగిస్తామని అన్నారు. ఇందిరమ్మఇళ్ల కోసం ప్రత్యేక డిజైన్ అంటూ ప్రభుత్వం ఏం నిర్ణయించలేదని చెప్పారు. ఎవరికి ఇష్టం వచ్చినట్టుగా వారు నిర్మించుకోవచ్చని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రభుత్వం ఒక్క అడుగు వెనక్కి వేయదని తెలిపారు. ఎలాంటి ప్రలోభాలు ఇందిరమ్మ ఇళ్ల పథకంలో ఉండొద్దని చెప్పారు. రాబోయే రెండు రోజుల్లో ఒక వెబ్ సైట్‌ను ఏర్పాటు చేస్తున్నామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

టోల్ ఫ్రీ కూడా ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ఏమైనా అనుమానాలు ఉంటే వెబ్ సైట్‌లో నివృత్తి చేసుకోవచ్చని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్లకు స్టీల్, సిమెంట్, ఇసుకపై కేబినెట్‌లో చర్చించి నిర్ణయం ప్రకటిస్తామని అన్నారు. ఇళ్లు ఇవ్వాలనే చిత్తశుద్ధి కేసీఆర్ ప్రభుత్వానికి లేదని అన్నారు. పేదవాడు అయితే పింక్ షర్ట్ వేసుకున్నా ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో పారదర్శకంగా ఉండేందుకు విజిలెన్స్‌ను ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు.

## మండలంలో ఫశుగణన సర్వే కార్యక్రమం : శిరివెళ్ల

**మండల పశు వైద్యాధికారి దస్తగిరి.**

**సిరివెళ్ల :** సిరివెళ్ల మండల పరిధిలోని ఎర్రగుంట్ల, రాజనగరం, గుంపర్ మాదిన్నె, జీనేపల్లి, ఖాదర్బాదర, వెంకటేశ్వర పురం, సిరివెళ్ల గ్రామాలలో పశుగనణ కార్యక్రమం జరుగుతూ ఉందని పశువైద్యాధికారి దస్తగిరి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి పశువులను లెక్కించి రిజిస్టర్ చేయడం జరుగుతుందనీ అన్నారు . ఆవులను బర్రెలను, ఎద్దులు, కోళ్లు, లెక్కించడం జరుగుతుందన్నరు. ఈ యొక్క కార్యక్రమం2025 ఫిబ్రవరి నెల ఆఖరు వరకు సర్వే కార్యక్రమం నిర్వహిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పశువైద్యాధికారి, శ్రీకృష్ణ దేవరాయ రెడ్డి, రాజనగరం, తులసమ్మ ఎర్రగుంట్ల, విజయమ్మ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31 న సినీ నటుడు డాక్టర్ కొంగరి జగ్గయ్య 88వ జయంతి వేడుకలు

**హైదరాబాద్ :** డిసెంబర్ ప్రముఖ సినీ నటుడు పద్మభూషణ్ కళావాచస్పతి డాక్టర్ కొంగరి జగ్గయ్య 88వ జయంతి సందర్భంగా శ్రీ మానస ఆర్ట్ థియేటర్స్, శ్రీ త్యాగరాయగానసభ సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 31 మంగళవారం ఉదయం 10 గంటలకు చిక్కడ పల్లి త్యాగరాయ గణ సభ లో కవి సమ్మేళనం కొంగరి జగ్గయ్య స్మారక ప్రతిభా పురస్కారాల ప్రధానోత్సవం నిర్వహిస్తున్నట్లు మానస సంస్థ అధ్యక్షులు జి రామచంద్ర రావు, సంస్థ కార్యదర్శి రఘు శ్రీ లు తెలిపారు. ఈసందర్భంగా తిరుపతి వెంకట కవులు రచించిన శ్రీకృష్ణరాయబారం లోని పడక శీను ప్రదర్శన ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ రచయిత విద్యావేత్త టీవీ స్వామి, సభాధ్యక్షులుగా సాహితీ కిరణం సంపాదకులు పొత్తూరి సుబ్బారావు, విశిష్ట అతిథిగా త్యాగరాయగానసభ అధ్యక్షులు కళావీఎస్ జనార్ధన మూర్తి పాల్గొంటున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా జి కిషోర్ కుమార్, జి శ్రీనివాసు, సురేంద్ర రాజులకు కళాకారులకు పురస్కారాలను అందజేయనున్నట్లు మానస సంస్థ కార్యదర్శి రఘు శ్రీ మానస అధ్యక్షులు జి రామచంద్ర రావు తెలిపారు

## ఎంపి మల్లు రవిని కలిసిన ఇండియన్ ప్రజా కాంగ్రెస్ డైవ్యాంగ్ జన్ విభాగం నేతలు

**హైదరాబాద్ :** ఇండియన్ ప్రజా కాంగ్రెస్ డైవ్యాంగ్ జన్ విభాగం, నాయకులు మంగళవారం కాంగ్రెస్ ఎంపి మల్లు రవిని ఆయన గృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు.. ఈ సందర్భంగా వారు మల్లు రవిని శాలువా పుష్ప గుచ్ఛం తో సత్కరించారు. అనంతరం అంతర్జాతీయ విభిన్న ప్రతిభా వంతులందినోతవాలుపురస్కరించుకొని ఈ నెల 30 సోమవారం అబిడ్స్ లోని సూర్య లోక్ కాంప్లెక్స్ జరగబోయే కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా ఆహ్వానుంచడంకరిగిందని ఐపిసి ఇండియన్ ప్రజా కాంగ్రెస్ జాతీయ అద్యక్షులు కే. బి. శ్రీదర్, డైవ్యాంగ్ జన్ విభాగం జాతీయ అద్యక్షులు, శివలెంక నాగ ఉదయ లక్ష్మి తెలిపారు. ఇందుకు మల్లు రవి సానుకూలంగా స్పందించి అంగీకరించినట్లు తెలిపారు.

## తల్లిదండ్రులను విస్మరిస్తే జైలుకే..

**మెట్ పల్లి ఆర్డీవో ఎన్. శ్రీనివాస్.**

**జగిత్యాల :** వయోవృద్ధులైన కన్న తల్లి,దండ్రుల పో షణ, సంరక్షణ బాధ్యత పిల్లలదే నని విస్మరిస్తే శిక్షార్హులేనని ,జైలు శిక్ష ,జరిమానా తదితర చట్టపరమైన చర్యలు తప్పవని మెట్ పల్లి డివిజన్ ఆర్డీవో,వయోవృద్ధుల ట్రిబ్యునల్చైర్మన్ ఎన్. శ్రీనివాస్ హెచ్చరించారు. మంగళవారం ఆర్డీవో ఛాంబర్లో తెలంగాణ అల్ సీనియర్ సిటీజేన్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ రచించిన వయో వృద్ధుల సంరక్షణ చట్టం పుస్తకాన్ని, అసోసియేషన్ ముద్రించిన 2025 డైరీని ఆర్డీవో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ వయోవృద్ధుల పోషణ,సంరక్షణ చట్టం సెక్షన్ 2(బీ),సెక్షన్ 4(1),సెక్షన్ 24 కింద తల్లిదండ్రులను నిరాదరిస్తున్న కేసుల్లో ట్రిబ్యునల్ తీర్పులను పాటించని వారికి 6 నెలల పాటు జైలు శిక్షతో పాటు,జరిమానా విధిస్తామని హెచ్చరించారు. సీనియర్ సిటీజేన్స్ మెట్ పల్లి డివిజన్ అధ్యక్షుడు వొజ్జల బుచ్చిరెడ్డి,కార్యదర్శి సౌడాల కమలాకర్,కోశాధికారి వెల్ముల ప్రభాకర్ రావు,తదితరులు పాల్గొన్నారు.

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి.

**టీ పెన్షనర్స్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్.**

**జగిత్యాల :** పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి ,జిల్లా అధ్యక్షుడు హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సంఘం కార్యాలయంలో పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా 2025 క్యాలెండర్లను,డైరీలను ,పెన్షనర్స్ పిలుపు పుస్తకాలను హరి ఆశోక్ కుమార్ సభ్యులందరికీ అందజేశారు. అనంతరం హరి ఆశోక్ కుమార్ మాట్లాడుతూ అన్ని కార్పోరేట్ ఆసుపత్రుల్లో నగదు రహిత వైద్యసేవలు అందించాలని,మార్చి 2024 నుంచి రిటైర్మెంట్ అయిన వారికి రావాల్సినజి. పి. ఎఫ్,గ్రాట్యుటీ,కమ్యూటేషన్,లీవ్ సాలరీ,తదితర ప్రయోజ నాలు వెంటనే విడుదల చేయాలని,వైద్య ఖర్చుల బిల్లులు సత్వరం చెల్లించాలని,పెన్షనర్స్ డైరెక్టరేట్ ఏర్పాటు చేయాలని,తదితర డిమాండ్లను పరిష్కరించాలని ప్రభుత్వంను కోరారు.

## కేంద్ర పథకాలను అధికారులు అమలు చేయాలి

**కరీంనగర్ :** ప్రజలకు కేంద్ర ప్రాయోజిత పథకాల ద్వారా అధికంగా లాభం కలిగే విధంగా అధికారులు పని చేయాలని కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి బండి సంజయ్ అన్నారు. మంగళవారం కరీంనగర్ జిల్లా కలెక్టరేట్ లోని ఆడిటోరియం హాల్ లో కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి వర్యులు బండి సంజయ్ అధ్యక్షతన నిర్వహించిన జిల్లా అభివృద్ధి సమన్వయ, పర్యవేక్షణ కమిటీ దిశ, సమావేశంలో కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమెలా సత్పతి, సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి పాల్గొన్నారు. కరీంనగర్ స్మార్ట్ సిటి, కరీంనగర్, సిరిసిల్ల జిల్లాలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు పురోగతి వివరాల పై అధికారుల పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. కరీంనగర్ స్మార్ట్ సిటీ, వైద్య శాఖ, విద్యా శాఖ, జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ, మహిళా శిశు సంక్షేమ శాఖ, రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రాజ్ శాఖ, రెడ్కో, పరిశ్రమల శాఖ, చేనేత జౌళి శాఖ, ఎంపీ నిధుల పురోగతి పై కేంద్రమంత్రి అధికారులతో సమీక్షించారు

## అమిత్ షాను వెంటనే భర్తరఫ్ చేయాలి

**-కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు మొహమ్మద్ రఫీ.**

పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి



భారత రాజ్యాంగ నిర్మాత, మొదటి న్యాయశాఖ మంత్రి డాక్టర్ బి. ఆర్. అంబెద్కర్ ను అవహేళన చేస్తూ, అవమానించిన కేంద్ర హెూంమంత్రి అమిత్ షాను వెంటనే మంత్రివర్గం నుండి ప్రధాని మోడీ భర్తరఫ్ చేయాలని వాయిస్ ఆఫ్ పీపుప్ వాట్సప్ గ్రూప్ రూపకర్త, కాంగ్రెస్ పార్టీ యువజన విభాగం నాయకుడు మొహమ్మద్ రఫీ అన్నారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్. అంబెద్కర్ పేరును అగౌరవంగా అంబెద్కర్, అంబెద్కర్, అంబెద్కర్ అని హేళనతో ఉచ్చరిస్తూ, ఇలా ఉచ్చరించడం కొందరికి ఫ్యాషన్ అయిందని పేర్కొనడం గమనార్హం మని, ఇది భారత జాతికి అవమానంగా అభివర్ణించారు. భారతీయ జనతా పార్టీకి, ప్రధానమంత్రి మోడీకి దేశం పట్ల, గౌరవం, ప్రేమ ఉంటే గనుక, వెంటనే మంత్రివర్గం నుండి అమిత్ షాను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు.

## పోలీసు అధికారులను అభినందించిన పోలీస్ కమిషనర్



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

స్థానిక హత్య కేసులో ఆరుగురు నిందుతులకు జీవిత ఖైదు శిక్ష, మరొకరికి ఐదు సంవత్సరాలు శిక్ష పడేలా సాక్ష్యాధారాలు సేకరించి పకడ్బందిగా చర్యలు చేపట్టిన పోలీస్ అధికారులను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ అభినందించి రివార్డ్ అందజేశారు. 2019 సెప్టెంబర్ 10న రాజకీయ వివాదాల కారణంగా పెనుబల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని బ్రహ్మాళకుంటలో జరిగిన హత్య కేసులో ఆరుగురికి జీవిత ఖైదు, రూ.10వేల జరిమానా, ఒకరికి ఐదేళ్ల జైలుశిక్ష రూ.5వేల జరిమానా విధిస్తూ సత్తుపల్లి కోర్టులో జిల్లా ఆరో అదనపు న్యాయమూర్తి శ్రీ గౌరవ ఎం. శ్రీనివాస్ గారు ఇటీవల తీర్పు ఇచ్చారు. ఈ నేపథ్యంలో ఈరోజు పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఇన్స్పెక్టర్ టి.రవికుమార్ , ఎస్సై నాగరాజు, అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అబ్దుల్ బాషా, కోర్టు డ్యూటీ ఆఫీసర్ (కానిస్టేబుల్ ) గిరి, హెూంగార్డు సురేష్ బాబు అభినందించారు.

## ఝాన్సీ రాజేందర్ రెడ్డి ని పరామర్శించిన మువ్వా

సత్తుపల్లి డిసెంబర్24 ప్రజా జ్యోతి.



పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి ఇటీవల హైదరాబాద్ షాపింగ్ మాల్ ప్రమాదంలో గాయపడినారు. విషయం తెలుసుకున్న తెలంగాణ రాష్ట్ర ఇరిగేషన్ చైర్మన్ మువ్వా విజయ్ బాబు బంజారాహిల్స్ లోని వారి స్వగృహానికి వెళ్లి, మర్యాదపూర్వకంగా కలిసి పరామర్శించారు. ప్రమాదానికి గల కారణాలు తెలుసుకొన్నారు.

## పాస్టర్లకు దుస్తులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే... మట్టా రాగమయి

సత్తుపల్లి డిసెంబర్24 ప్రజా జ్యోతి.



పట్టణంలోని కాంగ్రెస్ కార్యాలయంలో క్రిస్మస్ పర్వదిన సందర్భంగా నేషనల్ క్రిస్టియన్ కౌన్సిల్ అలవాల కరుణాకర్, హెూప్ మినిస్ట్రీ సేవా సంస్థ ఆధ్వర్యంలో 50 మంది పాస్టర్లకు సత్తుపల్లి శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతులు మీదిగా నూతన వస్త్రాలను బహుకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ నాడు ప్రతి ఒక్కరు సుఖ,సంతోషాలతో ఉండాలని సేవా సంస్థలు ద్వారా వీరికి నూతన వస్త్రాలు అందించడం అభినందనీయమని అన్నారు. క్రిస్మస్ అంటేనే క్రైస్తవులకు ప్రీతికరమైన పండుగ అని, ప్రతి ఒక్కరు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరినారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గాదె చెన్నారావు,చల్లగుండ్ల నరసింహారావు, కమల్ పాషా, గొర్ల మారి రామ్మోహన్ రెడ్డి,రఫీ, కొప్పుల నరేందర్ రెడ్డి, భీమిరెడ్డి సుబ్బారెడ్డి, నరుకుల్ల అప్పారావు, కాంగ్రెస్ నాయకులు,పాస్టర్లు పాల్గొన్నారు.

## గంగారంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





సత్తుపల్లి డిసెంబర్24 ప్రజా జ్యోతి.

మండల పరిధిలోని గంగారం గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాటలు పాడి, ప్రార్థనలు జరిపి, కేక్ కటింగ్ చేసి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ నాయకులు కోలగట్ల చెన్నారావు, కావేటి అప్పారావు, పాస్టర్లు గజివల్లి జాషువా లు హాజరైనారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచం మొత్తం జరుపుకునే ఏకైక పండుగ క్రిస్మస్ అని, ప్రతి క్రైస్తవ సోదరుడు క్రిస్మస్ రోజున నూతన వస్త్రాలు ధరించి సంతోషంగా గడుపుతారని, జీసస్ ప్రఖ్యాతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, క్రైస్తవులు పాల్గొన్నారు.

## 26న భారీ ప్రదర్శన ఆవిర్భావసభ ఏడాది పొడవున సంబురాలు

**-కమ్యూనిస్టులు బలహీనపడితే ప్రజలకు నష్టం రాజ్యాంగ విలువలపై బీజేపీ దాడి**

**-హామీలను విస్మరిస్తే నష్టం తప్పదు మీడియా సమావేశంలో సి.పి.ఐ నేత బాగం**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి




భారత కమ్యూనిస్టుపార్టీ పండో సంవత్సరంలోకి అడుగిడుతున్న సందర్భంగా డిసెంబర్ 26వ తేదీ ఉదయం 10 గంటలకు ఖమ్మంలో పాత కలెక్టరేట్ నుండి భక్తరామదాసు కళాక్షేత్రం వరకు ఎర్రకవాత్ నిర్వహించనున్నామని భక్తరామదాసు కళాక్షేత్రం ఆవిర్భా సభ నిర్వహిస్తామని సి.పి.ఐ జాతీయ సమితిసభ్యులు బాగం హేమంతరావుతెలిపారు. తొలుత ఇందిరానగర్లో ఏర్పాటు చేసిన పైలాను వద్ద శత సంవత్సర ఉత్సవాలకు చిహ్నంగా అరుణ పతాకాన్ని ఆవిష్కరించడం జరుగుతుందని ఈ కార్యక్రమంలో సి.పి.ఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సి.వి.ఐ సీనియర్ నాయకులు వువ్వాడ నాగేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శివర్గసభ్యురాలు పశ్యపద్మపాల్గొంటారని ఆయన తెలిపారు. మంగళవారం స్థానిక సి.పి.ఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో హేమంతరావు మాట్లాడుతూ కమ్యూనిస్టుపార్టీ స్వాతంత్రానికి పూర్వమే అనేక నిర్బంధాలను ఎదుర్కొన్నదని స్వాతంత్ర సంగ్రామంలోను ఆ తరువాత జరిగిన అనేక పోరాటాల్లోను సి.పి.ఐ అత్యంత కీలక భూమిక పోషించిందని హేమంతరావు తెలిపారు. హక్కుల సాధన, త్యాగాలు కమ్యూనిస్టుపార్టీ సొంతమని త్యాగాలు, రక్తతర్పణంతోనే కమ్యూనిస్టుపార్టీ 99 ఏళ్ళప్రస్తానం కొనసాగిందన్నారు. కాస్పూర్, ఫెషావర్, విశాద సహా అనేక కుట్రకేసులను ఎదుర్కొన్నదని మహత్తర తెలంగాణ పోరాటం ప్రపంచ చరిత్రలోనే సువార్ణాంక్షలిఖితమని హేమంతరావు తెలిపారు. ప్రజలకోసం కమ్యూనిస్టులు చేసి పోరాటాల ఫలితంగా భూసంస్కరణలు అమలు అయ్యాయని బ్యాంకుల జాతీయ కరణ జరిగిందని ఇటీవల కాలంలో జాతీయ ఉపాధిహామీపథకం, సమాచార హక్కుచట్టం, 8 గంటల పనివిధానం అనేక హక్కులు కమ్యూనిస్టుల పోరాట ఫలితంగానే వచ్చాయన్నారు. కమ్యూనిస్టులు బలహీన పడిన కారణంగా బలహీన పడ్డాయని దీంతో పాలకులు హక్కులను అరించి వేస్తున్నారని ప్రజలను విస్మరించి పాలన సాగిస్తున్నారని హేమంతరావు తెలిపారు. భారత రాజ్యాంగ రచన పై కమ్యూనిస్టుల ప్రభావం ఉందని అందుకే సమాన హక్కులు, సంక్షేమపథకాలు రాజ్యాంగంలో పొందుపర్చపడ్డాయన్నారు. ఇప్పుడు బీజేపీ రాజ్యాంగ విలువలపై దాడీ చేస్తున్నదని మౌళిక సూత్రాలను మార్చేందుకు ప్రయత్నిస్తు హిందుత్వ ఎజెండాను ముందుకు తెస్తుందన్నారు. రాజ్యాంగ సంస్థలను కక్ష సాధింపుకు స్వార్థం కోసం వాడుకుంటున్నదని హేమంతరావు తెలిపారు. అంబేద్కర్పై అమితావాఖ్యలు ఉ ద్దేశపూర్వకంగానే చేశారని అణగారిన వర్గాల ప్రయోజనం దెబ్బతీసే కుట్ర షా మాటల వెనుక దాగి ఉన్నదన్నారు. ఒకే చట్టం ఒకే దేశం ఒకే ఎన్నిక పేరుతో నియంతృత్వానికి బీజేపీ బాటలు వేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి హామీల అమలులో చిత్తశుద్ధి కొరవడిందని అందుకే ప్రజల్లో అసంతృప్తి మొదలైందన్నారు. అందుకే రైతు రుణమాఫీలో స్పష్టలేదని ఖమ్మం జిల్లాలో 50 శాతం మందికి కూడా రుణ మాఫీ వర్తింప లేదన్నారు. 4వ విడుతగా విడుదల చేసి రూ.3500 కోట్లు రైతుల ఖాతాలో జమకాలేదన్నారు. రైతు బరోసాను ఒకేసారి రూ.15000లు ఇవ్వాలని కౌలు రైతులకు ఇవ్వాలని కోరిన హేమంతరావు. నిరుపేదలకిచ్చే రూ.12000లకు సంబంధించి లబ్దిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలని కోరారు. ఇందిరమ్మ ఇళ్ళు అర్హులకు ఇవ్వాలని, రాజకీయాలకతీతంగా ఎంపిక చేయాలన్నారు. మీడియా సమావేశంలో సి.పి.ఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ ఛైర్మెన్ మహ్మద్ మౌలానా, సి.పి.ఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఎస్.కె. జానిమియా, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్లు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వానికి రుణపడి ఉంటాం




**– రెవెన్యూ లోకి పూర్వ వీఆర్వోలను తీసుకోవడం మా అదృష్టం.**

**– రెవిన్యూ అధికారుల సంక్షేమ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు హర్షం.**

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రెవెన్యూ చరిత్రలో భూ భారతి ఓ మైలురాయిగా కితాబు సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి , వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల , టీ ఉద్యోగ జేఏసీ చైర్మన్ లచ్చిరెడ్డి , తదితరుల అండతోనే తాము విజయం సాధించామన్న గరికె ఖమ్మంలో విలేకరుల సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వం పై ప్రశంసలు కురిపించిన వీఆర్వోల రాష్ట్ర అధ్యక్షులు గరికె . గత ప్రభుత్వ పాలనలో గ్రామ రెవెన్యూ వ్యవస్థ రద్దు కావడంతో రెండున్నర సంవత్సరాలుగా మానసిక వేదనతో ఆందోళనలో ఉన్న రాష్ట్రవ్యాప్తంగా 5,139 మంది వీఆర్వోల కుటుంబాలకు అండగా నిలుస్తూ తెలంగాణ రాష్ట్ర ప్రజా ప్రభుత్వం విఆర్ఓ లను రెవిన్యూలోకి ఆప్షన్ పద్ధతిలో తీసుకుంటూ నిర్ణయించడం చరిత్రలో ఒక మైలురాయిగా నిలిచిపోతుందని వీఆర్వోల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరికి ఉపేంద్ర రావు అన్నారు . మంగళవారం ఖమ్మం లోని టీటీడీసీ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు గరిక ఉపేంద్రరావు , పలువురు రాష్ట్ర కమిటీ , జిల్లా కమిటీ సభ్యులతో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... తెలంగాణ ప్రజా ప్రభుత్వానికి యావత్ వీఆర్వోల కుటుంబాలు జీవితాంతం రుణపడి ఉంటామని అన్నారు . గత ప్రభుత్వం వీఆర్వోలను రెవెన్యూ శాఖ నుంచి విడదీయడమే కాకుండా గ్రామస్థాయి రెవిన్యూ రద్దుచేసి వీఆర్వోల భవిష్యత్తును అంధకారంలో నెట్టింది అన్నారు . నాటి నుండి నేటి వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ రెవెన్యూ అధికారులు అనేక దఫాలుగా ఆందోళనలు నిరసనలు తెలిపినా గత ప్రభుత్వం పట్టించుకున్న దాఖలాలు లేవని అవినీతిపరులుగా గ్రామ రెవెన్యూ అధికారులను చిత్రీకరించి అవమానులకు గురి చేసిందని ఆవేదన వ్యక్తం చేశారు . ఈ నేపథ్యంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వంపై కోటి ఆశలతో ఉన్న వీఆర్వోలు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క , రెవిన్యూ శాఖ మంత్రి పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తోపాటు మిగతా మంత్రులు , ఎమ్మెల్యేలు , ఎమ్మెల్సీలు , రాష్ట్ర సీసీఎల్ఏ మరియు ప్రిన్సిపల్ సెక్రటరీ నవీన్ మిట్టల్ , తెలంగాణ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ , తెలంగాణ రెవెన్యూ ఉద్యోగుల చైర్మన్, రెవెన్యూ ఎక్స్ పర్ట్ , డిప్యూటీ కలెక్టర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి లచ్చి రెడ్డి , కృషి ఫలితంగా మరియు డిప్యూటీ కలెక్టర్ సంఘం తెలంగాణ తాసిల్దారుల సంఘం కృషి ఫలితంగా గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థ బలోపేతంలో సమస్త విఆర్ఓ లకు ఆప్షన్ పద్ధతిలో తీసుకోవడానికి కృషి చేసిన వారికి ప్రతి ఒక్కరికి తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం తరఫున గరిక ఉపేంద్రరావు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు .రెవెన్యూ చరిత్రలో భారతి చట్టం 2024 ఒక వరం . గ్రామస్థాయిలో రెవెన్యూ వ్యవస్థ బలోపేతంతో పాటు ఈ రాష్ట్రంలో ఉన్న 70 లక్షల మంది రైతుల భూ సమస్యలు స్థానికంగా వేగవంతంగా న్యాయమైన సమస్యలన్నీ పరిష్కారం చేసే విధంగా చట్టంలో రూపకల్పన చేయటం అట్లాగే ఆప్షన్ విధానం మండల డివిజన్ జిల్లా స్థాయిలలో అవకాశం కల్పించడంతోటే దళిత , గిరిజన , సన్న కారు , చిన్న కారు మధ్యతరగతి , రైతులకు ఎంతో వెసులుబాటును కల్పించినందుకు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని గరికె ఉపేంద్ర రావు అన్నారు . రీ డిప్లయ్మేంట్ ద్వారా ఇతర ప్రభుత్వ శాఖల్లోకి బలవంతపు సర్దుబాటు ద్వారా అర్ధరాత్రి వేళ లాటరీ పద్ధతిలో ప్రభుత్వ ఉద్యోగుల సిసిఏ రూల్స్ , ఫండమెంటల్ రూల్స్ కు విరుద్ధంగా తీసుకున్న గత ప్రభుత్వ నిర్ణయం వలన వీఆర్ఓ లందరూ పూర్వపు సర్వీసులు పూర్తిగా కోల్పోయారు . పే ప్రొటెక్షన్ కోల్పోయారు , పదోన్నతులు కోల్పోయారు , డి గ్రేట్ చేయబడి అటెండర్లుగా , కామాటిగా , వంట కుక్కు , స్వీపర్లుగా , మహిళా జీపు డ్రైవర్‌గా , వార్డు అధికారిగా ఇలా అవమానింపబడి సమాజంలో మానవ హక్కులు కోల్పోయామని అన్నారు . ఆర్థికంగా మానసికంగా తీవ్ర ఆందోళనలకు గురికావడమే కాకుండా జిసిసి లో పనిచేస్తున్న వారికి నేటికీ నెల వారి వేతనాలు రాక మనోవేదనతో ఆర్థిక భారం తట్టుకోలేక ఇద్దరు విఆర్వోలు అకాల మరణం చెందటం చింతించదగిన అంశంగా భావిస్తున్నామని తెలిపారు . గత ప్రభుత్వం నిరంకుశ విధానాల వలన మాకు జరిగిన నష్టాన్ని నేటి ప్రజా ప్రభుత్వంలో ముఖ్యమంత్రి కి,రెవెన్యూ మినిస్టర్ కి ఉప ముఖ్యమంత్రి కి అనేక దఫాలుగా సంఘం ఆధ్వర్యంలో మెమొరాండాలు సమర్పించి మా సమస్యల పరిష్కారానికి నివేదించుట మూలంగా మా సమస్యలను సానుకూలంగా తీసుకొని మాకు నేడు గ్రామస్థాయి రెవెన్యూ వ్యవస్థలోకి రావడానికి ఆప్షన్ పద్ధతి ద్వారా మమ్మల్ని తీసుకోవడం హర్షించదగిన పరిణామం అన్నారు . నేటి ఆప్షన్ లో గత సర్వీస్ యొక్క పరిస్థితిని ప్రమోషన్ విధానాన్ని ఆప్షన్ ఫామ్ లో పొందుపరచలేదనే అంశం అనేది కొంత ఆందోళన కలిగిస్తున్నది . తప్పకుండా నేటి ప్రభుత్వం వీఆర్వోల న్యాయమైన గత సర్వీసును పరిగణలోకి తీసుకొని కామన్ సీనియారిటీ ద్వారా పదోన్నతులు కల్పించాలని గౌరవ ముఖ్యమంత్రి ని గౌరవ రెవిన్యూ శాఖ మాతృ గారిని కోరారు . విలేకరుల సమావేశంలో తెలంగాణ గ్రామ రెవెన్యూ అధికారుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు చీమల నాగేంద్రబాబు , బంక కృష్ణ , షేక్ జానీ మియా , వజ్జ రామారావు , చర్ల శ్రీనివాస్ , ధరావత్ భాస్కర్ , కిషోర్ , నెల్లూరు లవన్ కుమార్ , బంక భాస్కర్ , శ్రీ వాణి , మల్లీశ్వరి , వాంకుడోత్ వెంకన్న , వస్త్రం ధన్నూరి బాలరాజు , చిట్టి మల్ల నాగేశ్వరరావు , షేక్ నాగుల మీరా మరియు వందమంది పూర్వ విఆర్వోలు పాల్గొన్నారు.

## గోరిగే హరీష్ హఠాన్మరణం తీరని లోటు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

ఖమ్మం నగరంలోని 3 టౌన్ ప్రాంతం లోని 46 వ డివిజన్ నివాసి గొరిగె హరీష్ మరణం పట్ల నగర కాంగ్రెస్ పార్టీ ఓబీసీ చైర్మన్ బాణాల లక్ష్మణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూవ్యక్తిగత పని మీద సూర్యాపేట వెళ్తున్న హరీష్ ను రహదారి ప్రమాదంలో మరణించటం చాలా బాధాకరం. సుదీర్ఘ భవిష్యత్ ఉన్న హరీష్ ఈ విధంగా అకాల మరణం చెందటం ఆ కుటుంబానికి తీరని లోటను కొడుకు లేని లోటు తల్లికి పూడ్చ లేనిదనియన్నారు. అందరితో సన్నిహితంగా ఉండే హరీష్ ఇక లేడని తెలిసి అక్కడకు విచ్చేసిన వారంతా బోరున విలపించారు.ఆ యొక్క కుటుంబాన్ని ఆదుకుంటామని ధైర్యంగా ఉండాలని కుటుంబ సభ్యుల ను ఓదార్చారు .

## రాష్ట్ర స్థాయి గణిత ప్రతిభా పరీక్ష 2024లో పాల్గొన్న మధిర మండల విద్యార్థులను అభినందించిన ఎమ్మెల్సీ కె. రఘోత్తమరెడ్డి




మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భముగా 22-12-2024న తెలంగాణ గణిత ఫోరమ్,హైదారాబాద్ లో నిర్వహించిన తెలంగాణ గణిత ప్రతిభా పరీక్షలో మధిర మండల విద్యార్థులు పాల్గొని ఉత్తమ ప్రతిభను కనబరిచారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ కూర.రఘోత్తమరెడ్డి పాల్గొని రాష్ట్రస్థాయి గణిత ప్రతిభా పరీక్షకి పోటీ పడ్డ విద్యార్థులను అభినందించారు.విద్యార్థులు గణితంలో ప్రతిభ కలిగి ఉంటే మిగిలిన సబ్జెక్ట్స్ లో కూడా ముందుంటారు.అన్ని ఉన్నత చదువులకు గణిత ప్రతిభ అవసరమైనదని తెలిపారు. మధిర మండలం నుండి పాల్గొని ప్రతిభ చూపిన విద్యార్థులు.ఎ.శైని జడ్పిహెచ్ఎస్ నిదానపురం, ఒ.సంధ్యారాణి జడ్పీహెచ్ఎస్ మహాదేవపురం, ఎన్.రమ్య జడ్పీహెచ్ఎస్ మడుపల్లి, వీరిని ముఖ్యఅతిథిగా పాల్గొన్న కె.రఘోత్తమరెడ్డి ఎమ్మెల్సీ, టిఎంఎఫ్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు కె.చంద్రశేఖర్, గణిత ఉపాధ్యాయులు బూసా.కోటేశ్వరరావు, పోలె. సుధాకర్, కె.కృష్ణ ప్రసాద్, ప్రధానోపాధ్యాయులు కె .నారాయణ దాస్, సిహెచ్. సాధు సమాధానం, తోట. నరసింహారావు, టీఎంఎఫ్ మధిర మండల బాధ్యులు ఎస్కె.చాంద్ పాషా, వి.శంకరరావు, యం.శ్రీనివాసరావు, మధిర మండల విద్యాశాఖాధికారి వై.ప్రభాకరరావు, తల్లిదండ్రులు,గ్రామ పెద్దలు అభినందించారు.

## వరసిద్ధి వినాయక టీచర్స్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు

-అందరి సమక్షంలో అన్ని పండుగలు ఘనంగా జరుపుకోవడమే కమిటీ ముఖ్య ఉద్దేశం

-టీచర్స్ కాలనీ వాసులకు ప్రతి ఒక్కరికి అన్నివేళలా అందుబాటులో ఉంటాం





మధిర ఆర్ సి ప్రజా జ్యోతి

మధిర పట్టణంలోని టీచర్స్ కాలనీలో నూతనంగా ఏర్పడిన వరసిద్ధి వినాయక టీచర్స్ కాలనీ కమిటీ ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు సోమవారం సాయంత్రం అంగరంగ వైభవంగా నిర్వహించారు.అధ్యక్షులు పోతినేని మురళి, ఉపాధ్యక్షులు ఎటికల కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి జే శ్రీనివాస్ శర్మ, సలహాదారులు చావా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ కాలనీ ఏర్పడినప్పటి నుంచి అన్ని కులాల వారు స్నేహభావంతో అన్ని పండుగలు అందరి సమక్షంలో చాలా ఆనందంగా నిర్వహించుకునే వాళ్ళమని, ముఖ్యంగా పండగలు నిర్వహించుకునే ఉద్దేశం, భావితరాలకు వాటి యొక్క విశిష్టత అన్ని పండుగలు కలిసిమెలిసి జరుపుకునే సంతోషకరమైన వాతావరణం తెలుసుకోవటం ముఖ్య ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. ముఖ్యంగా కాలనీ వాసులకు ఏ సమస్య వచ్చినా ప్రతి ఒక్కరం అందుబాటులో ఉంటామని తెలిపారు.కమిటీ ఏర్పడిన వెంటనే సెమీ క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవడం ఆనందదాయకం క్రిస్టియన్స్ సోదరులు వినోద్ రావు, చెన్నయ్య, మల్లెల శ్రీను, సైదులు మాట్లాడుతూ కొన్ని పండుగలు కొన్ని ప్రదేశాలకు మాత్రమే చెందినవి క్రిస్టమస్ అన్ని దేశాలకు పెద్ద పండుగ అని అన్నారు. ప్రేమ, త్యాగం వంటివి నేర్చుకోవాలి,క్రీస్తు బోధించిన గుణాలు ప్రతి ఒక్కరు పాటించాలి. క్రిస్టమస్ మంచి మార్గం. ప్రస్తుతం ప్రజలకు ప్రేమ ఆప్యాయత కేవలం పెదాలపైన ఉందని మనసులో లేదని అన్నారు. ముఖ్యంగా కాలనీలోని అన్ని కులాల వారు కలిసి క్రిస్మస్ వేడుకలు నిర్వహించుకోవడం సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు పెద్దలు చిన్నారులతో అందరూ సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్నారు.

## గ్రామ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన కొండపల్లి

కల్లూరు డిసెంబర్ 25(ప్రజా జ్యోతి):



మండల పరిధిలోని పేరువంచ,ముగ్గు వెంకటాపురం గ్రామ పంచాయితీ ప్రజలకు మాజీ ఎంపీటీసీ కొండపల్లి శ్రీనివాస్ (వాసు) క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.ఏసుక్రీస్తు జన్మదినం సందర్భంగా క్రైస్తవులు జరుపుకునే పండుగ క్రిస్మస్,ప్రపంచ వ్యాప్తంగా ఉన్న క్రైస్తవులు దీన్ని ఎంతో పవిత్రంగా భావిస్తారు.క్రిస్మస్‌ను ప్రేమ,కరుణకు ప్రతీకగా భావిస్తారు.ఈ పండుగ రోజు ప్రజలు ఒకరినొకరు సహాయం చేసుకోవడం,బహుమతులు ఇవ్వడం,ప్రేమను పంచుకోవడం వంటివి చేస్తారని గుర్తు చేసారు.

# రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ఉద్దేశం

- కేంద్ర హోం మంత్రి అమిత్ షా వ్యాఖ్యలతో తేటతెల్లం

-రాజ్యాంగం పై ప్రమాణం చేసి అధికారం ఎక్కి అదే రాజ్యాంగ కర్త ను అవహేళన

-అమిత్ షా రాజీనామా కోరడం నైతిక హక్కు

-తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క

-అమిత్ షా వ్యాఖ్యలు దేశాన్ని కించపరిచేలా ఉన్నాయ్

-మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి

రాజ్యాంగాన్ని బలహీన పరచాలనేదే బిజెపి ప్రభుత్వం ప్రధాన ఎజెండా అని తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆరోపించారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు వ్యతిరేకంగా ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు ఖమ్మం జిల్లా కేంద్రంలో మంగళవారం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ అధ్యక్షతన భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనం నుండి జడ్పీ సెంటర్ లో గల అంబేద్కర్ విగ్రహం వరకు పార్టీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం డిప్యూటీ సీఎం మాట్లాడుతూ... రాజ్యాంగాన్ని బలహీన పరచాలని బిజెపి భావిస్తుంది అని గత ఐదు సంవత్సరాలుగా దేశ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ అన్ని రాష్ట్రాల్లో సమావేశాలు నిర్వహించి వివరిస్తున్నారని ఆయన చెప్పిందే నిజం అన్నట్టు తాజాగా పార్లమెంట్లో కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ను అవమానపరుస్తూ వ్యాఖ్యలు చేశారని తెలిపారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి ఉల్లంఘించిన కేంద్ర ప్రభుత్వాన్ని రద్దు చేయాలని రాష్ట్రపతిని కోరుతున్నట్టు తెలిపారు. భారత రాజ్యాంగం పై ప్రమాణం చేసి అందుకు అనుగుణంగా పాలన అందించినటువంటి ఏ ప్రభుత్వాన్ని అయినా ప్రజాస్వామ్యం రాజ్యాంగం గుర్తించదు అని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా భారతదేశ అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా మన కలుగుతుందంటే అందుకు రాజ్యాంగం దానిని అందించిన బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి కారణమని తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా ఆ మేధావికృషిని గుర్తించి అందరూ నివాళులర్పిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగం అంటే ఏ కొద్దిమంది దళితులో, పేదవారు బలహీన వర్గాలు గిరిజనులకు సంబంధించినది కాదని ఈ దేశంలో పుట్టిన ప్రతి పౌరునికి సంబంధించినదని అన్నారు. ఇంత గొప్ప రాజ్యాంగానికి విరుద్ధంగా దానిని రూపొందించిన మహనీయుడు అంబేద్కర్ను అవమానపరిచేలా వ్యాఖ్యలు చేసిన కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా రాజీనామా కోరడం మనందరి నైతిక హక్కు అని అన్నారు. అనంతరం రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ. ప్రపంచ దేశంలో అత్యున్నత రాజ్యాంగం కలిగిన దేశం భారతదేశం అని అమిత్ షా వాక్యాలు భారతదేశ అన్ని కించపరిచేలా ఉన్నాయని విమర్శించారు. దేశంలో అన్ని కులాలు, మతాలు అన్నదమ్ముల కలిసి ఉంటున్నాయని బిజెపి నీచ సంస్కృతికి తెర లేపుతుందని ఆరోపించారు. ఇప్పటికైనా బీజేపీ పార్టీ పునరాలోచించుకోవాలి అని అంబేద్కర్ పై అణిచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా పై తగు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అనంతరం అడిషనల్ కలెక్టరు కి మేమోరాండం ఇవ్వనైనది. ఈ కార్యక్రమంలో వైరా శాసనసభ్యులు మానవత రాందాస్ నాయక్, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార్ ముక్తార్, మాజీ శాసనమండలి సభ్యులు కోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళ అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ, నగర కాంగ్రెస్ కమిటీ కార్యనిర్వాహక అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి, జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఐ ఎన్ టి యు సి, మహిళా,సేవాదళ్ ,ఎస్సీ సెల్ , కిసాన్ సెల్, కాంగ్రెస్ ఓబీసీ సెల్, మైనార్టీ అధ్యక్షులు కొత్త సీతారాములు, దొబ్బల సౌజన్య, సయ్యద్ గౌస్ బొడ్డు బొందయ్య, మొక్క శేఖర్ గౌడ్ ఏఐసీసీ ఆదేశానుసారం ఖమ్మం జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లా కేంద్రంలో పార్లమెంట్ లో రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ పై కేంద్ర హోం మంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు నిరసనగా జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ నుండి జడ్పీ సెంటర్ నందు గల డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన ర్యాలీలో పాల్గొన్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వైరా నియోజకవర్గ శాసనసభ సభ్యులు మాలోత్ రాందాస్ నాయక్, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,డిప్యూటీ మేయర్ ఫాతిమాజోహారా ముక్తార్ ఈ కార్యక్రమంలో వీరితో పాటు మాజి శాసన మండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, రాష్ట్ర హస్తకళల అభివృద్ధి చైర్మన్ నాయుడు సత్యనారాయణ,నగర కాంగ్రెస్ కమిటి కార్య నిర్వాహక అధ్యక్షులునాగండ్ల దీపక్ చౌదరి,జిల్లా కాంగ్రెస్ అనుబంధ సంఘాల ఐ ఎన్ టి యు సి ,మహిళా,సేవాదళ్, ఏస్సీ సెల్,కిసాన్ కాంగ్రెస్,ఓబీసీ సెల్,మైనారిటీ అధ్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య,సయ్యద్ గౌస్,బొడ్డు బొందయ్య, మొక్కా శేఖర్ గౌడ్, పుచ్చకాయల వీరభద్రం,సయ్యద్ ముజాహిద్ హుస్సేన్ , రాష్ట్ర ఓబీసీ సెల్ ఉపాధ్యక్షులు వడ్డేబోయిన నరసింహరావు, హరికా నాయుడు, బి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,యువజన కాంగ్రెస్ నాయకులు యడ్లపల్లి సంతోష్, వేజెండ్ల సాయి ,నగర కాంగ్రెస్ కార్పొరేటర్లు దుద్దుకూరి వేంకటేశ్వర్లు, మలీదు వేంకటేశ్వర్లు, లకావత్ సైదులు నాయక్, గజ్జల లక్ష్మి వెంకన్న,మిక్కిలినేని మంజులనరెందర్,ఎండీ ముస్తఫారఫేధాభేగం, కొప్పెర సరితఉపేందర్, పల్లెబోయిన భారతిచంద్రం, రాపర్తి శరత్, పాలెపు విజయవెంకన్న,పైడిపల్లి రోహిణిసత్యనారాయణ,మందడపు లక్ష్మి మనోహర్,పాకాలపాటి విజయనిర్మలశేషగిరి, షేక్ జాన్ భి మీరా, రావూరి సైదుబాబు , మాజి కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు,చల్లా ప్రతిభరెడ్డి,లక్ష్మి, షేక్ నసీమ,అనిల్, దొడ్డ ప్రవీణ్,ఏలూరి రవి,బాణాల లక్ష్మణ్,నరాల నరేష్, గజ్జెల్లి వెంకన్న, బమ్మిడి శ్రీనివాస్ యాదవ్, గజ్జి సూర్యనారాయణ,సంపటం అరసింహారావు,సాదే శంకర్, తూములూరి లక్ష్మినరసింహరావు, కల్వకుంట్ల గోపాల్, గడ్డికొప్పుల ఆనందరావు,ఎండీ వై పాషా, కందుల శ్రీను, కొలిపొంగు రమేష్, ఇతర కార్పొరేటర్లు , జిల్లా కాంగ్రెస్ నాయకులు, బ్లాక్,మండల,పట్టణ కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు,ఖమ్మం నగర డివిజన్ అధ్యక్షులు, కార్యకర్తలు,అభిమానులు భారీ సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమములో పాల్గొన్నారు.

# మధిర మున్సిపాలిటీ కార్యాలయం నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మధిర ఆర్సి ప్రజా జ్యోతి




మంగళవారం మధిర మున్సిపాలిటీ కార్యాలయం నందు సెమీ క్రిస్మస్ వేడుకలంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమలో భాగగా పాలకవర్గం కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లతజయాకర్ , మునిసిపల్ వైస్ చైర్మన్ విద్య లత వెంకటరెడ్డి , 7వ వార్డ్ కౌన్సిలర్ కళ్యాణి , 8వ వార్డ్ కౌన్సిలర్ అప్పారావు , 11వ వార్డ్ కౌన్సిలర్ మాధురి, 12వ వార్డ్ కౌన్సిలర్ నాగరాణి , 17వ వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు, 21వ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మి, 22వ వార్డ్ కౌన్సిలర్ కట్టా గాంధీ, కో ఓప్షన్ సభ్యులు భరణి , రాఘవ రావు ,మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్ , డి ఇ నరేష్ రెడ్డి , టీపీఏస్ శ్రీనివాస్ ,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన 46వ డివిజన్ నివాసి గోరిగ హరీష్ దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొన్న ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు

ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి



వృత్తి రీత్యా బైక్ మెకానిక్ గా జీవనాన్ని కొనసాగిస్తున్న గోరీగా హరీష్ అకస్మాత్తుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందటం ఆ కుటుంబ సభ్యులకు తీరని శోకసముద్రం! కన్నీటి పర్యంతమైన ఆ కుటుంబ సభ్యులను 48 వ డివిజన్ ఎక్స్ కార్పొరేటర్ తోట రామారావు ఓదార్చే ప్రయత్నం చేసి ఆ కుటుంబానికి అండగా ఉంటానని మనోధైర్యాన్ని కల్పిస్తూ(10,000) పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించి గోరిగే హరీష్ దహన సంస్కార కార్యక్రమంలో పాల్గొని నివాళు లర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గోరిగే నాగులు, గుత్తి నవీన్, కాటం యాదయ్య, కునుపూరి మహేష్, డి. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలి రామ్మూర్తి నాయక్

పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి



ఈ నెల 26 వ తేదిన సీపీఐ శత జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీరా రామ్మూర్తి నాయక్ అన్నారు. మంగళవారం సీపీఐ గైగోళ్లపల్లి గ్రామ శాఖ కార్యదర్శి తేలు పిచ్చయ్య అధ్యక్షతన జరిగిన పార్టీ మండల కౌన్సిల్ సమావేశానికి వారు ముఖ్య అతిథిగా హాజరయ్యారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 26 వ తేదీన ఖమ్మం భక్త రామదాసు కళాక్షేత్రంలో జరగబోయే సీపీఐ శత జయంతి ఉత్సవాలు జయప్రదం చేయాలని అన్నారు. పేద ప్రజల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం నిరంతరం సిపిఐ పనిచేస్తుందని, దున్నే వానికే భూమి కావాలని, తెలంగాణ సాయుధ పోరాటం నడిపి, వేలాది ఎకరాలను పేదలకు భూములు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీదని, ఎందరో కమ్యూనిస్టు యోధులు ఈ పార్టీ కోసం తమ ప్రాణాలు త్యాగం చేశారని, వారిని స్ఫూర్తి గా తీసుకొని ముందుకు సాగాలని వారు పిలుపునిచ్చారు. భూమి కోసం, భుక్తి కోసం, విముక్తి కోసం ఎన్నో పోరాటాలు కొనసాగించారని, త్యాగాల పోరాటాల చరిత్ర కలిగిన పార్టీ సిపిఐదేనన్నారు. ఇది అజరామరమని, దేశంలో పేదరికం ఉన్నంతవరకు కమ్యూనిస్టు వారికి అండగా పోరాడుతూనే ఉంటుందని దీని కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని, పార్టీ పుట్టిన రోజును పండుగ దినంగా జరపాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి భూక్యా నరసింహా, సహాయ కార్యదర్శి జిల్లా లింగయ్య, గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు జగన్, సీపీఐ జిల్లా సమితి సభ్యులు గుండెపంగు మల్లేష్, లాల్ సింగ్ తండా శాఖ కార్యదర్శి శ్రీకాంత్, నాయకులు జిల్లా శంకర్, అల్లి వెంకటేశ్వర్లు, ప్రసాద్, పాండు రంగాచారి, బొడ్డు నవీన్, వెంకటయ్య, జిల్లా గురవయ్య, తేలు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## మధిర మున్సిపాలిటీ కార్యాలయం నందు ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు




మధిర ఆర్సి ప్రజా జ్యోతి

మంగళవారం మధిర మున్సిపాలిటీ కార్యాలయం నందు సెమీ క్రిస్మస్ వేడుకలంగా నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమలో భాగగా పాలకవర్గం కేక్ కటింగ్ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం లో మధిర మునిసిపల్ చైర్ పర్సన్ మొండితోక లతజయాకర్ , మునిసిపల్ వైస్ చైర్మన్ విద్య లత వెంకటరెడ్డి , 7వ వార్డ్ కౌన్సిలర్ కళ్యాణి , 8వ వార్డ్ కౌన్సిలర్ అప్పారావు , 11వ వార్డ్ కౌన్సిలర్ మాధురి, 12వ వార్డ్ కౌన్సిలర్ నాగరాణి , 17వ వార్డ్ కౌన్సిలర్ మునుగోటి వెంకటేశ్వరావు, 21వ వార్డ్ కౌన్సిలర్ లక్ష్మి, 22వ వార్డ్ కౌన్సిలర్ కట్టా గాంధీ, కో ఓప్షన్ సభ్యులు భరణి , రాఘవ రావు ,మునిసిపల్ కమీషనర్ సంపత్ కుమార్ , డి ఇ నరేష్ రెడ్డి , టీపీఏస్ శ్రీనివాస్ ,మునిసిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలి

-గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటాచారి.



కారేపల్లి డిసెంబర్ 24, ప్రజా జ్యోతి:

ప్రభుత్వ ఆరోగ్య సేవా కార్యక్రమాలలో గ్రామీణ వైద్యులు భాగస్వాములు కావాలని గ్రామీణ వైద్యుల సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అనంతారావు వెంకటాచారి కోరారు. ఆయన మంగళవారం కారేపల్లి క్రాస్ రోడ్ లో విలేకరులతో మాట్లాడుతూ ఆర్ఎంపీలు ప్రాథమిక వైద్యం మాత్రమే చేయాలని పరిధికి మించి వైద్యం చేయకూడదని సూచించారు. ఎవరికైనా తీవ్ర అనారోగ్యం ఉన్నచో సమయస్ఫూర్తితో వ్యవహరించి వెంటనే ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి త్వరగా చికిత్స అందే విధంగా ఆర్ఎంపీలు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ అందించే ఆరోగ్య పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాల్సిన బాధ్యత గ్రామీణ వైద్యుల పై ఉందన్నారు. గ్రామాలలో ఎంతోమంది పేదవర్గాల వారు ఉన్నారని వారందరికీ సేవా భావంతో వైద్య సేవలు అందించి రోగికి క్వాలిఫై డాక్టర్లకు వారధిగా మాత్రమే పని చేసి రోగులను ఆరోగ్యవంతులుగా తీర్చిదిద్దేందుకు సలహాలు ఇవ్వాలన్నారు. ప్రజలకు మెరుగైన ప్రాథమిక వైద్య సేవలనుంచి ప్రజలు మన్నన లను పొందాలన్నారు.

# క్రిస్మస్ సందర్భంగా మిఠాయిలు పంచిన మాజీ ఎమ్మెల్యే సండ్ర







**కల్లూరు డిసెంబర్ 24(ప్రజా జ్యోతి):**

క్రిస్టమస్ సందర్భంగా మండలంలో ఉన్న అన్ని క్రైస్తవ సంఘాల పాస్టర్లకు,ప్రభుత్వ అధికారులకు,మీడియా మిత్రులకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య మిఠాయిలు పంపిణీ చేశారు.మంగళవారం బొప్పన రామారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన పాస్టర్లకు మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య స్వీట్స్ పంపిణీ చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఉన్న క్రైస్తవ సంఘాల పాస్టర్లకు ప్రభుత్వ అధికారులకు మీడియా మిత్రులకు మిఠాయిలు పంపించడం జరిగిందని,దీనిలో నాయకులను భాగస్వాములు చేసి చర్చిల వద్దకు చేరుకొని పాస్టర్లకు,ప్రభుత్వ అధికారులకు అందించడం జరుగుతుందని ఆయన తెలియజేశారు.గత 15 సంవత్సరాల నుండి ఏ విధంగా పంపిణీ చేస్తున్నానో ఇప్పుడు అధికారంలో లేకపోయినప్పటికి పాస్టర్లను గుర్తించి గౌరవించే విధంగా అదే పద్ధతిలో ఇప్పుడు కూడా చర్చి పాస్టర్లకు స్వీట్స్ పంపించడం జరుగుతుందని ఆయన అన్నారు.క్రిస్మస్ అనేది ప్రపంచవ్యాప్తంగా జరుపుకునే పండుగ కాబట్టి క్రైస్తవ సోదరులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఏఐసిసి అధ్యక్షులు ఏనోష్ కుమార్,నిర్మల్ కుమార్,ఎబినేజర్, బాలరాజు డేవిడ్ రాజులు కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, మాజీ జెడ్పిటిసి కట్ట అజయ్ కుమార్, సీనియర్ నాయకులు లక్కినేని రఘు, కొరకొప్పు ప్రసాద్, మాజీ సర్పంచులు, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలి

**- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-రఘునాధపాలెం మండలంలో పలు సిసి రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వర రావు**



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి**

గ్రామాలలో అవసరాల మేరకు అభివృద్ధి పనులు చేపట్టాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖామాత్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు. మంగళవారం మంత్రి, రఘునాధపాలెం మండలంలోని గ్రామాల్లో పర్యటించి ఎం.జి.ఎన్.ఆర్.ఈ. జి.ఎస్. నిధులతో చేపట్టిన అంతర్గత రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. ముందుగా దొనబండ గ్రామంలో 58 లక్షలతో చేపట్టిన (18) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈర్లపూడి గ్రామంలో మంత్రికి గ్రామస్తులు మంగళహారతితో స్వాగతం పలికగా, మంత్రి గ్రామంలో నిధులు ఒక కోటి ఎనిమిది లక్షలతో చేపట్టిన (33) అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు, కొర్లబోడు తండాలో 16 లక్షలతో చేపట్టిన (3) అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న అటవీ భూములలో ప్రజలకు ఉపాధి లభించేలా, అటవీ భూమిలో మొక్కలు నాటించే కార్యక్రమం చేపట్టాలని మంత్రి సూచించారు. గ్రామంలో స్మశాన వాటిక కోసం అవసరమైన భూమి తహసిల్దార్ తో సమన్వయం చేసుకొని గుర్తించాలని మంత్రి ఎఫ్.ఆర్.ఓ కు సూచించారు. అవసరమైన విద్యుత్ పోల్స్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, గ్రామంలో ఒక అంగన్వాడీ భవన నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. గ్రామంలో కమ్యూనిటీ హాల్, అందులోనే గ్రంథాలయం ఏర్పాటు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని, దీనికి అవసరమైన స్థలం ఎంపిక, నిధులు మొదలగు వివరాలు అందించాలని అన్నారు. కొర్లబోడు తండా గ్రామ పంచాయతీ భవనానికి ప్రహరీ గోడ నిర్మించాలని, గ్రామంలో అంగన్వాడి భవనానికి, లింకు రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదనలు అందించాలని అన్నారు. పంచాయతీ భవనానికి పైప్ లైన్ వేసి త్రాగునీటి సరఫరా వేయించాలని అన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ మాట్లాడుతూ, గ్రామ పంచాయతీ లకు ఉన్న అవసరాలను దశలవారీగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని అన్నారు. పంచాయతీల దగ్గర అందుబాటులో ఉన్న నిధులను ప్రణాళిక చేసుకుంటూ అవసరమైన పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టాలని, ఒకే రోజు అన్ని పనులు ప్రారంభించడం సాధ్యం కాదని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సిఇఓ దీక్షా రైనా, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, తహసీల్దార్ విల్సన్, అటవీ, విద్యుత్, పంచాయతీ రాజ్ ఇంజినీరింగ్ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# జీళ్ళచెరువులో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు





**పాలేరు డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**

డిసెంబర్ 25న క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామంలో సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఆ వీధినంతా రంగురంగుల విద్యుత్ దీపాలతో రంగు కాగితాలతో నక్షత్రాలతో అలంకరించి క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. పాస్టర్లు ప్రత్యేకంగా ప్రార్ధనలు చేశారు. క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచుకున్నారు. సెమి క్రిస్మస్ శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పెంద్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. పండుగను అందరు సంతోషంగా జరుపుకోవాలని, అందరు సంతోషంగా ఉండాలని, అందర్ని యేసుప్రభు చల్లగా చూడాలని ఆకాంక్షించారు. ఈ వేడుకలకు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెంద్ర అంజయ్య, నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ గ్రామశాఖ అధ్యక్షుడు కొండా శ్రీనివాస్ రావు, సోషల్ మీడియా అధ్యక్షుడు బెజవాడ శ్రీకాంత్, నాయకులు గోపగాని వీరబాబు, పెంద్ర వెంకన్న, గుమ్మడెల్లి బిక్షం, జల్లి వెంకన్న, గుమ్మడెల్లి నగేష్, గుమ్మడెల్లి వీరబాబు పాస్టర్లు , భక్తులు పాల్గొన్నారు.



# పామాయిల్ పంట సాగుపై రైతులకు అవగాహన సదస్సు

**-డ్రం సీడర్స్ తో వరి సాగు లాభదాయకం**

**-మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి**

పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి

పాలేరు నియోజకవర్గం లోని కూసుమంచి మండలంలోని నేలపట్ల పోచారం గ్రామాలలో రైతులకు పామాయిల్ పంట సాగుపై మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆమె రైతులతొ మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్న పంటల్లో పామ్ ఆయిల్ సాగు ప్రాధాన్యత సంతరించుకున్నదని, కావున రైతులందరూ ఈ పంట సాగు చేసేందుకు మొగ్గు చూపాలని కోరారు. నీటి వసతి బాగా ఉన్న ప్రాంతాలలో ఈ పంటను సాగు చేసుకోవచ్చని, ఒక ఎకరం వరి సాగు చేయడానికి సరిపడా నీటితో మూడు ఎకరాల పామాయిల్ పంటను సాగు చేయవచ్చు అని తెలియజేయడం జరిగింది. పామాయిల్ పంట వేసిన నాలుగో సంవత్సరం నుండి 20 సంవత్సరాల వరకు దిగుబడి ఇస్తుందని, మొక్కలు, డ్రిప్పు మొదలైనవి సబ్సిడీలో అందుబాటులో ఉన్నాయని రైతులకు తెలియజేయడం జరిగింది. ప్రస్తుతం సాగు చేస్తున్న వరి, పత్తి ,మిర్చి వంటి పంటలలో ఎదురవుతున్న కూలీల సమస్యను కూడా అధిగమించవచ్చని తెలిపారు. అనంతరం కూసుమంచిలోని నెల్లూరి జగన్ అనే రైతు వ్యవసాయ క్షేత్రంలో డ్రం సీడర్ ద్వారా నేరుగా విత్తే వరి సాగు విధానాన్ని పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు ప్రియాంక, వంశీకృష్ణ రైతులు తదితరులు పాల్గొన్నారు.





# క్రైస్తవ సోదరీ, సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు...ఎంఎల్ఏ మట్టా

సత్తుపల్లి డిసెంబర్24 ప్రజా జ్యోతి.

సత్తుపల్లి నియోజకవర్గ క్రైస్తవ సోదరి,సోదరులకు శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,క్రిస్మస్ అనేది కేవలం ఒక పండగ మాత్రమే కాదని,అది మనిషిని నిరంతనం సన్మార్గంలో నడిపించే దైవికమైన భావన అని వారి పేర్కొన్నారు. సాటి మనుషులు పట్ల ప్రేమ, నిస్సాయుల పై కరుణ, ఆకాశమంత ప్రేమ ,త్యాగం, శత్రువుల పట్ల క్షమాపణ, గుణం ఇవి జీసస్ తన జీవితం ద్వారా,మనందరికీ ఇచ్చిన సందేశం అని ఆమె కొనియాడారు. క్రైస్తవ సోదరులంతా ఈ పండుగను ఘనంగా జరుపుకొని,సుఖ సంతోషాలతో,అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు.



# క్రిస్మస్ చీరల పంపిణీ చేసిన దయాకర్ రెడ్డి





పాలకొండపల్లి డిసెంబర్ 24 ప్రజా జ్యోతి

నేలకొండపల్లి మండలంలోని రాయగూడెం గ్రామంలో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని నిర్వహించిన చీరల పంపిణీ కార్యక్రమంలో తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రిస్మస్ కేక్ ను కట్ చేసి చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం క్రిస్మస్ కు ముస్తాబవుతున్న గ్రామంలోని పలు చర్చిలను సందర్శించారు. కొర్లకుంట నాగేశ్వరరావు, నంబూరి రామారావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, శాఖమూరి రమేష్, నంబూరి నరేందర్, కోసూరి రాజాబాబు, కొడాలి గోవిందరావు, బొడ్డు బొందయ్య, మామిడి వెంకన్న, అరెకట్ల గురవయ్య, తీగ రమణయ్య, బైరు లక్ష్మి నారాయణ, బోయిన గురవయ్య, సీత్యా నాయక్, సూరేపల్లి రవి, భూషయ్య, జంగం లక్ష్మి నారాయణ, అనంతు కాశయ్య, కట్టెకోల నాగార్జున, బాలాజీ, మరికంటి రమేష్, దుర్గ రెడ్డి, ఏటుకూరి చిన్న పుల్లయ్య, ఎనికే జానకి రామయ్య, సైదులు తదితరులు పాల్గొన్నారు.

## కూసుమంచి మండలప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు

-కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి



పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి

ప్రేమాభావం, సేవాతత్పరతను క్షమా గుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమైె క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని కూసుమంచి మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి ఆకాంక్షించారు. ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలు మాట్లాడుతూక్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అన్నారు. క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని , క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ, ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం అన్నారు. క్రిస్టియన్ సోదర, సోదరీమణులు ఆనందోత్సహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని ఆయన కోరారు.

## క్రైస్తవ సోదర సోదరిమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

**- తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**



పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి

క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలేరు నియోజకవర్గ ప్రజలకు , రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికి అనుసరణీయమని అన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషంతో, ఆనందోత్సహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని ఆకాక్షించారు. క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ఆచరనీయమని, కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. మానవాళిని సత్య మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని ,అలాగే ఈ పండుగను ఘనంగా జరుపుకొని సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## సింగరేణి మండలంలో పర్యటించిన డిప్యూటీ సీఈఓ



కారేపల్లి, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి:

ఖమ్మం జిల్లా డిప్యూటీ సిఈఓ నాగ పద్మజ మంగళవారం సింగరేణి మండలంలో పర్యటించారు. ఎంపీడీవో కార్యాలయంలో పలు అంశాలను గురించి సీనియర్ అసిస్టెంట్ సాంబశివరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మండల పరిధిలోని భాగ్యనగ తండా, విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీలలో 15వ ఆర్థిక సంఘం జిల్లా పరిషత్ నిధుల ద్వారా నిర్మించిన సిసి రోడ్లను పరిశీలించారు. గ్రామాలలో తిరిగి పారిశుధ్య కార్యక్రమాలు, ఇతర ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు.

## మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు

-ఎమ్మెల్యే రాందాస్ నాయక్.



కారేపల్లి, డిసెంబర్ 24, ప్రజా జ్యోతి:

ప్రేమాభావం,సేవాతత్పరతను క్షమాగుణాన్ని బోధించిన క్రీస్తు జన్మదినమై నేడు బుధవారం క్రిస్మస్ పండుగను క్రైస్తవులు సంతోషంగా జరుపుకోవాలని వైరా నియోజకవర్గ శాసనసభ్యులు శ్రీ మాలోత్ రాందాస్ నాయక్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా క్రైస్తవులు జరుపుకునే క్రిస్మస్ పండుగ సందర్భంగా సింగరేణి మండల పరిధిలో ఉన్న క్రైస్తవ సోదర సోదరీమణులకు శుభాకాంక్షలు తెలిపారు.క్రీస్తు జన్మదినం అత్యంత సంతోషకరమైన రోజు అని అన్నారు. క్రిస్మస్ పండుగ వేళ అందరికీ శుభం కలగాలని, క్రీస్తు దీవెనలు అందరికీ చేకురాలని,క్రైస్తవులు ఏసు ప్రభువు చూపిన మార్గంలో పయనిస్తూ,ప్రపంచ శాంతి కోసం ప్రార్థించటం గొప్ప విషయం అన్నారు. క్రిస్టియన్ సోదర,సోదరీమణులు ఆనందోత్సాహాలతో క్రిస్మస్ ను జరుపుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# క్రిస్టమస్ సందర్భంగా రెడ్డిగూడెంలో పేదలకు దుస్తులు చీరలు పంపిణీ





తల్లాడ, డిసెంబర్ 24 (ప్రజా జ్యోతి న్యూస్):

తల్లాడ మండలంలోని కొడవటిమెట్ట (రెడ్డిగూడెం) గ్రామంలో బహుజన సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం నూతన వస్త్రాలు, చీరలు పంపిణీ చేశారు. వీటిని ఆ సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మోదుగు బాలకృష్ణ చేతుల మీదగా పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిస్టమస్ పర్వదినం నిరుపేదలను గుర్తించి వీటిని పంపిణీ చేసినట్లు తెలిపారు. గతంలో ఇదే మండలంలో నిరుపేదలకు అనేక సేవా కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. మరలా కూడా వాటిని కొనసాగిస్తూ సేవలను విస్తృతం చేస్తామని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్ వీరయ్య, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

# కొమ్ము ప్రణీతను అభినందించిన ఎమ్మెల్యే...మట్టా

-రెండు వెండి పతాకాలు, ఒక కాంస్య పతాకం సాధించిన సత్తుపల్లి వాసి.

సత్తుపల్లి డిసెంబర్24 ప్రజా జ్యోతి.



పట్టణంలోని గాంధీ నగర్ రోడ్ నెంబర్.. 6 చెందిన కొమ్ము గురవయ్య,సల్మా దంపతుల కుమార్తె కొమ్ము ప్రణీత, లక్నో ఉత్తర ప్రదేశ్ గురు గోవింద స్టేడియం లో జరిగిన 76వ జాతీయ స్కూల్ గేమ్స్ 2023 లో 400 మీటర్ల పరుగు పందెం 59:00:95 సెకన్స్ లో రెండవ స్థానం సాధించగా, 600 మీటర్ల పరుగు పందెం లో1:38 సెకన్లు లో ద్వితీయ స్థానం సంపాదించి,రెండు వెండి పతాకాలను స్వాధీనం చేసుకున్నది. 200 మీటర్ల పరుగు పందెం లో26:67 సెకన్లు లో మూడవ స్థానంలో కాంస్య పతాకము సాధించింది. ఇలాంటి పథకాలు సాధించిన ప్రణీత ను సత్తుపల్లి శాసన సభ్యురాలు వారి గృహానికి వెళ్లి ఆమెను అభినందించారు. భవిష్యత్తులో ఇంకా ఎన్నో పథకాలు సాధించి,గొప్ప పేరు తీసుకురావాలని అభినందనలు తెలియజేశారు.

## క్రైస్తవ సోదర సోదరిమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు

– తెలంగాణ రెవిన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి

పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి



క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని పాలేరు నియోజకవర్గ ప్రజలకు , రాష్ట్ర ప్రజలకు తెలంగాణ రెవిన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఏసుప్రభువు బోధనలు శాంతి, ప్రేమ, సౌభ్రాతృత్వం, సహనం, ఎప్పటికి అనుసరణీయమని అన్నారు. క్రిస్టియన్ సోదరులు సంతోషంతో, ఆనందోత్సాహాలతో క్రిస్మస్‌ను జరుపుకోవాలని ఆకాంక్షించారు. క్రీస్తు అనుసరించిన మార్గాన్ని అనుసరించి సమాజ అభివృద్ధికై అందరు పాటుపడాలని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు ఆచరణీయమని, కరుణ, ప్రేమ, క్షమ, సహనం, దాతృత్వం, త్యాగం.. ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు అందించిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. మానవాళిని సత్య మార్గం వైపు నడిపించేలా ఏసుక్రీస్తు మార్గనిర్దేశం చేశారని ,అలాగే ఈ పండుగను ఘనంగా జరుపుకొని సుఖసంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు.

## ప్రజలందరికీ క్రిస్టమస్ శుభాకాంక్షలు

-రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్. రాయల నాగేశ్వరరావు

పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి



తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు..యేసుక్రీస్తు పుట్టిన క్రీస్తు చూపిన మార్గం సర్వమానవాళికి ఆచరణీయమని అన్నారు.క్రీస్తు దయ ప్రజలపై ఉండాలని ఆకాంక్షించారు.క్రీస్తు దయతో ప్రతి ఒక్కరూ ఆయురారోగ్యాలతో ఉండాలని కోరారు.

# మధర్ సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిరుపేదలకు దుస్తులు పంపిణి




**తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 24, ప్రజా జ్యోతి :** ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం, సుబ్లేడు గ్రామంలో పేదలకు దుస్తుల పంపిణీ కార్యక్రమం మధర్ సేవా ట్రస్ట్ వ్యవస్థాపకులు శ్రీ మందడి. ఇజ్రాయిల్, కార్యదర్శి శ్రీగండమళ్ళ యెషయా ఆధ్వర్యంలో ప్రత్యేక ఆహ్వానితులు. ఎంపీడీవో షేక్ .సిలార్ సాహెబ్ ఎస్సై కూచిపూడి.జగదీష్ చేతుల మీదుగా నిరుపేదలకు దుస్తులు పంపిణి చేసి ఉత్తమసేవకు నిదర్శనంగా నిలచారు. ఈ సందర్భంగా యంపిడిఓ ప్రసంగిస్తూ అందరు సేవాగుణంను అలవర్చుకోవాలని సెలవిచ్చారు. మండల ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యస్ఐ జనదిష్ మండలంలో శాంతి భద్రతలకు ప్రజలందరు సహాకరించాలని కోరారు. అపరిచిత వ్యక్తులతో అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు, సూచనచేశారు. సుబ్లేడు మాజీ సర్పంచ్ శ్రీమందడి.ఇజ్రాయిల్ ప్రసంగిస్తు నాకు రాజకీయంగా జన్మనిచ్చిన నాఊరుకు ఎంత చేసినా రుణం తీరదన్నారు. పేదప్రజలంటే నాకు పంచ ప్రాణమన్నారు. శ్వాస ఉన్నంతకాలం ప్రజాసేవలో ఉంటానని ప్రజలే నాజీవితమని తనగురించి వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# క్రైస్తవ బంధువులందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు

**-నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్**

**పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి**



క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులకు నేలకొండపల్లి మార్కెట్ కమిటీ డైరెక్టర్ మొక్క ఉపేందర్ శుభాకాంక్షలుతెలిపారు.ఈ సందర్భంగా ఆయన ఓ ప్రకటనలో మాట్లాడుతూ నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించమని చెప్పిన యేసు క్రీస్తు బోధనలు విశ్వమానవాళికి మార్గదర్శకంగా నిలుస్తాయి అని విశ్వ మానవులకు ప్రేమ సౌభాతత్వం పంచిన ఏసుక్రీస్తు మార్గం ప్రతి ఒక్కరికి అనుసరణీయం. అన్ని మతాల సారాంశం మానవత్వమేనని ఆయన ఎంచుకున్న మార్గం అందరికీ దిక్సూచిగా నిలుస్తోంది. అలాగే శాంతి సహనం కరుణ ప్రతి ఒక్కరూ కలిగి ఉండాలని బోధించిన జీసస్ మాటలు సదా అనుసరించాల్సిన మార్గం. ఏసుక్రీస్తు నేర్పిన మార్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం సర్వమత హితంగా పరిపాలన చేస్తుంది. అన్ని మతాల ప్రజల అభివృద్ధి కోసం ప్రజా ప్రభుత్వం స్థిర సంకల్పంతో కట్టుబడి పని చేస్తుంది. క్రిస్మస్ పర్వదినం సందర్భంగా క్రైస్తవ సోదర సోదరీమణులు ఆనందంగా వేడుకగా ఈ పండుగను జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు.

# క్రిస్మస్ కాంతులు ప్రార్ధనల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు

**పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి**



క్రిస్మస్ పర్వదినాన్ని నిర్వహించుకునేందుకు మండలంలోని క్రైస్తవ లోకం సిద్ధమైంది. దాదాపు పది రోజుల ముందు నుంచే పండుగ హడావుడి ప్రారంభమైంది. చర్చిలను కొత్త రంగులతో అందంగా రూపొందించారు. రంగురంగుల విద్యుద్దీపాలతో అలంకరించారు. రంగురంగుల బెలూన్లు, తోరణాలతో అలంకరించారు. బుధవారం అర్ధరాత్రి ఫాస్టర్లు కేక్ కట్ చేసి క్రిస్మస్కు స్వాగతం పలుకుతూ వేడుకలు ప్రారంభించారు. క్రీస్తు జననాన్ని మరణం చేసుకుంటూ క్రిస్మస్ స్టార్లను వెలిగించారు. ఇళ్ల వద్ద కన్నుల వెండి చేసే క్రిస్మస్ ట్రీలను ఏర్పాటు చేశారు. అన్ని చర్చిలలోను ప్రార్ధనల కోసం ప్రత్యేకంగా ఏర్పాట్లు చేస్తున్నారు. పాలేరులోని, మండలంలోని చర్చీలతో పాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాల చర్చిలలో కూడా క్రిస్మస్ పండుగ నిర్వహణకు దాదాపు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయి. క్రిస్మస్ పండుగకు మండలంలో చర్చీలు ముస్తాబయ్యాయి. మార్కెట్లో దుస్తులు క్రిస్మస్ సామాగ్రి కొనుగోలుదారులతో సందడి కనిపించింది.



# క్రైస్తవ సోదరి,సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు... ఏఎంసి దోమ




**సత్తుపల్లి డిసెంబర్24 ప్రజా జ్యోతి.**

క్రైస్తవ సోదరి, సోదరిమణులకు క్రిస్మస్ పర్వదినం సందర్భంగా ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు ను వ్యవసాయ మార్కెట్ చైర్మన్ దోమ ఆనంద్ బాబు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,శాంతి చిహ్నానికి మారుపేరు ఏసుక్రీస్తు అని, క్రైస్తవులకు ప్రత్యేకమైన పండుగ క్రిస్మస్ అని ప్రతి ఒక్కరు సుఖ, సంతోషాలతో అభివృద్ధి చెందాలని ఆయన కోరారు.

# ప్రేమ శాంతి సమభావనలకు ప్రతీక క్రిస్మస్ పర్వదినం

**-కూసుమంచి మండలం క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ జన్మదిన శుభాకాంక్షలు**

**-కూసుమంచి గ్రామ మాజీ ఎంపీటీసీ మాదాసు. ఉపేందర్**

**పాలేరు డిసెంబర్24 ప్రజా జ్యోతి**



కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. సాటి మనుషుల పట్ల ప్రేమ,నిస్సాహాయుల పట్ల కరుణ, శత్రువుల పట్ల క్షమ, ఆకాశమంతటి సహనం, అవధులు లేని త్యాగం, శాంతియుత జీవనం, ఇవన్నీ తన జీవితం ద్వారా మానవాళికి క్రీస్తు ఇచ్చిన మహోన్నత సందేశాలని పేర్కొన్నారు. క్రీస్తు బోధనలు మనుషులను సన్మార్గంలో నడిపిస్తాయన్నారు. క్రిస్మస్ పండుగను సంతోషంగా జరుపుకోవాలంటూ కూసుమంచి మాజీ ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ రావు తెలిపారు.

# ఏసుక్రీస్తు దయ శాంత గుణాలకు మార్గదర్శకులు

**-కరుణ త్యాగానికి ప్రతీక క్రిస్మస్**

**- క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు. వాణి**

**పాలేరు డిసెంబర్ 24 ప్రజా జ్యోతి**



క్రిస్మస్ పండగ పురస్కరించుకొని మండలంలో క్రైస్తవ సోదర సోదరీమణులందరికీ కూసుమంచి మండల వ్యవసాయ శాఖ అధికారి రామడుగు వాణి క్రిస్మస్ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె ఓ ప్రకటనలో మాట్లాడుతూ బైబిల్ పేర్కొన్న ప్రేమ, క్షమ గుణం, దయా తత్వం , శాంతి తత్వం, ప్రతి ఒక్కరూ కలిగి వుండాలన్నారు. నిస్సహాయులపై కరుణ రూపాలని శతాబ్దాల క్రితమే క్రీస్తు ప్రబోధించారని ఆమె గుర్తు చేశారు. క్రైస్తవ సోదరి సోదరీమణులందరికీ క్రిస్మస్ వేడుకలు ఆనందోత్సవాల మధ్య జరుపుకోవాలని ఆమె ఆకాంక్షించారు.